# అటో ఇటో-అంతే!

తులసీ బాలకృష్ణ

**మళ్లీ మబ్బులు మూసుకుంటున్నాయి.**

**రాత్రి తెల్వార్లూ కురిసిన వర్షానికి కరీంనగర్ బస్టాండంతా బురదబురదగా వుంది. ప్లాట్ ఫారం మీద కూడా గచ్చంతా పొడితడి ఇసుక**



**పరుచుకుని, నడుస్తుంటే కాళ్లు జారుతున్నాయి. బస్టాండ్‌లోని బల్లల మీద జనం క్రిక్కిరిసిన జనం! గాలంతా ఓ విధమైన నిలవవాసన!**

చేతిలో బరువైన సూటుకేసు, అంచులు తడిసి క్రిందకు గుంజుతున్న ప్యాంటు, చలిగాలి, వికారపెడ్తూన్న వాతావరణం- సుఖమైన జీవితానికి అలవాటు పడ్డ నాకు ఇబ్బందికరంగా వుంది. ఎక్కడా కూర్చోవడానికిగ్గాని, కనీసం సూటుకేసుపెట్టడానిగ్గాని అనువైన చోటు కనిపించక- ఓ స్తంభానికి జేర్లపడి, ఒకటి తర్వాత మరొకటిగా కాళ్లకి విశ్రాంతి కలిగించాలని వృథా ప్రయాసపడ్తున్నాను ఒంటికాలిమీద.

కళ్లకి ఆనందాన్ని కలిగించి, కాసేపు శ్రమని మరిపింపజేసే దృశ్యం ఏద్దైనా దొరుకుతుందేమోనని చుట్టూ కలియజూస్తూన్న నా కళ్లల్లో... అందమయిన దృశ్యమైతే పడలేదు గాని. .. నేను గతంలో ఎన్నడూ చూడని దృశ్యం... బాడీ గార్డుల మధ్య 'వివిఐపి'లా... చేతికి సంకెళ్లతో ఓ బక్క పలచని మనిషి... కేర్ లెస్‌గా.. ధైర్యంగా.. నిటారుగా నడుచుకుంటూ వస్తున్నాడు... అతనికిరు ప్రక్కలా ఇద్దరిద్దరు చొప్పున నలుగురు పోలీసులు... ఒకరి చేతిలో సంకెళ్లకి తగిలించిన గొలుసు... ఆ మనిషిని ఆశ్చర్యంగా చూస్తున్నాను నేను. కాని ఇతర ప్రయాణీకులు అటువంటి దృశ్యాలకు అలవాటయిపోయిన వాళ్లల్లా వాళ్లెక్కవలసిన బస్సులకోసం ఎదురుచూస్తున్నారు. ఏదో యథాలాపంగా ఓసారి అటుచూసి తల త్రిప్పుకొని మాటల్లో పడిపోతున్నారు. పోలీసులు కూడా ఏదో స్నేహితుడితో సంచరిస్తున్న వాళ్లల్లా వున్నారు గాని... సినిమా పోలీసుల్లా సీరియస్‌గా లేరు. వాళ్ల చేతుల్లో తుపాకులున్నాయన్న ధీమా కాబోలు.

''అన్న .. అయిద్రాబాద్‌కో యాడకో తీస్కపోతాన్రు. మజ్జెలో అడవిలో

సంపేసినా సంపేత్తరు. అగో బస్సొచ్చింది, నడ్డుడు.'' అంటూ ఓ చిన్నపిల్లతో బస్సువైపు పరుగెత్తాడు అప్పటి వరకు నా ప్రక్కనున్న ఓ ప్యాసింజరు.

'అన్న అంటే నక్సలైట్. జీవితంలో నక్సలైట్‌ని మొట్టమొదటిసారి చూస్తున్నాను. నక్సలైట్ కాబట్టేనేమో అతని ముఖంలో ఆ ధైర్యం. ఆ కేర్‌లెస్‌నెస్.... తాను చేస్తున్నది నేరం కాదన్న భావన.'

అతన్ని దగ్గరగా చూడాలనిపించింది.

అంతలోనే అలా చూడడం సభ్యత కాదనిపించింది.

అతన్ని నా దగ్గరలోకే తీసుకొచ్చి, ఒక బల్లవైపు నడిచారు పోలీసులు. పోలీసుల్ని చూసి బల్లని ఖాళీచేసారు దానిమీదున్నవాళ్లు. అతన్తోబాటు సంకెళ్లు పట్టుకున్న పోలీసు బల్లమీద కూర్చున్నాడు. ఒక పోలీసు కిళ్లీ షాపు వైపు నడిచాడు. ఒక పోలీసు తుపాకీ బల్లకి జేర్లపెట్టి, జేబులోంచి సిగరెట్టు పెట్టి అగ్గిపెట్టి తీసుకొని, తాపీగా సిగరెట్టు ముట్టించుకుంటున్నాడు.

సంకెళ్లున్న వ్యక్తి వైపు చూడకుండా వుండడం నాతరం కావడంలేదు. సిద్ధాంతాల కోసం బరిలోకి దిగిన వాళ్లకు ప్రాణాల మీద ఎంతమాత్రం తీపి వుండదా? తుపాకుల్తో పోలీసులు తనని ఎక్కడికో తీసుకుపోతూంటే కూడా అంత నిబ్బరంగా

**సిద్ధాంతాల కోసం బరిలోకి దిగిన వాళ్లకు ప్రాణాల మీద ఎంతమాత్రం తీపి వుండదా? తుపాకుల్తో పోలీసులు తనని ఎక్కడికో తీసుకుపోతూంటే కూడా అంత నిబ్బరంగా ఎలా...?!!**

ఎలా...?!!

అతని ముఖంలోకే చూస్తున్న నాలో ఒక్కసారిగా రక్తం తలకి ఎగజిమ్మింది. కాళ్లు ఒణుకుతూన్నాయి. యధాలాపంగా చేతిలోని సూటికేసు జారవిడిచి అటు నడుస్తూ అతని ముఖంలోకి మరింతగా పొడుచుకు చూస్తూ, ''రమణా...?'' అన్నాను, బాధ, ఆశ్చర్యం, భయం కలగలిపిన గొంతుతో.

అతను చటుక్కున తలెత్తి నా కళ్లల్లోకి చూసాడు.

అవును రమణే! ఆ చూపు వాడిదే!

''రమణా! నేనురా బాలూని...'' అంటూ మరింత ముందుకు నడుస్తున్నాను. సంకెళ్ల గొలుసు పట్టుకున్న పోలీసు చటుక్కున లేచినిలబడి ''ఏయ్- ఇతను రమణ కాదు. నువ్వు దగ్గరకు రాకు'' అని కసిరాడు.

''కాదండి- ఇతను రమణే. చిన్నప్పుడు నా బెస్ట్‌ఫ్రెండ్...''

అంటూ దగ్గరవబోతూంటే, సిగరెట్ వెలిగించుకున్న పోలీసు సర్రున ముందుకొచ్చి ''ర్రేయ్- వాడు నక్సలైట్. చెబ్తూంటే వినిపించడం లేదా ముందుకొస్తున్నావు'' అంటూ నా గుండెల మీద చెయ్యి పెట్టి బలంగా వెనక్కి నెట్టాడు. వాడు నెట్టిన విసురుకి, క్రిందగచ్చుమీద పట్టు నిలవక బూట్లు జారి, నేను వెల్లకిలా పడ్డాను.

అంతే!!

ఏం జరిగిందో తెలియదు. చుట్టు ప్రక్కల అక్కడక్కడ మూడు నాలుగు బాంబులు లాంటివి ప్రేలిన శబ్దం.. దట్టంగా పొగ.. కంగారుగా.. భయంగా ... భయంకరంగా అరుపులు... జనం అంతా దొరికిన దిక్కు పరుగులు .. పిల్లల ఏడుపులు.

తల తిరిగిపోతోంది నాకు- తల నేలకి బలంగా తగిలిన కారణంగానూ, ఈ హఠాత్పరిణామానికీ కూడా...

మరో రెండు నిముషాలకు పొగ క్లియర్


## గొల్లపూడి మారుతిరావు సమగ్ర సాహిత్యం సగం ధరకే



**ఇవి మొత్తం 14 పుస్తకాలు. షష్టిపూర్తి సంచిక 1/4 డెమి లోను, మిగిలినవన్నీ 1/8 డెమి లోను ఆఫ్‌సెట్ పద్ధతిలో ప్రింటు చేసాము. ఏ పుస్తకంలో ఏమున్నాయో వివరం, పేజీల సంఖ్య ఈ క్రింద ఉన్నాయి.**

★ **నాటకాలు :** మొదటి సంపుటి : రాగరాగిణి, కరుణించని దేవతలు, మహానటుడు, ఒక చెట్టు - రెండే పూలు, లావాలో ఎర్ర గులాబి, సత్యం గారిలెక్కడ (మొత్తం 316 పేజీలు)

★ **నాటకాలు :** రెండవ సంపుటి : గోటు హెల్, భారత నారీ నీ మాంగల్యానికి మరో ముడి వెయ్యి, అవినీతీ నీవెక్కడ?, జగన్నాటకం (203 పేజీలు)

★ **నాటకాలు :** మొదటి సంపుటి : పదమూడు నాటికలు (304 పేజీలు) రెండవ సంపుటి : పదమూడు నాటికలు (288 పేజీలు)

★ **నవలలు :** రెండు సంపుటాలు : (1) చీకటిలో చీలికలు (377), (2) ఎర్రసీత (194)

★ **వ్యాసాలు :** మొత్తం 27 (334 పేజీలు)

★ **బాలసాహిత్యం, యాత్రారచన :** (240 పేజీలు)

★ **కథలు :** మొత్తం 58 (473 పేజీలు)

★ **జీవనకాలమ్ :** మొదటి సంపుటి (336 పేజీలు) రెండవ సంపుటి (407 పేజీలు) మూడవ సంపుటి (435 పేజీలు)

★ **సాయంకాలమైంది :** తెలుగు విశ్వవిద్యాలయం నుండి, వరంగల్ సహృదయ సాహితి నుండి అవార్డులు గెలుచుకున్న విలక్షణ నవల. భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గారు మెచ్చుకున్న పుస్తకం.

★ **షష్టిపూర్తి సత్కార్య సంచిక :** (1/4 డెమి, 212 పేజీలు) సుమారు 130 వ్యాసాలతో, 60 ఒరిజినల్ ఉత్తరాలతో, 300 ఫోటోలతో, ప్రఖ్యాత పుస్తక శిల్పి భరాగో గారు రూపొందించిన ఉత్తమ గ్రంథం

ఈ ప్రకటనలో చెప్పిన 14 పుస్తకాలు మొత్తం ఖరీదు రూ.1,420/-. 50% డిస్కౌంటు చొప్పున పాఠకులకు డైరక్టుగా సరఫరా చేయగలము. మొత్తం సెట్ (డిస్కౌంటు పోను) ఖరీదు రూ. 710/-, కొరియర్ ఛార్జీలు రూ.50/- మొత్తం రూ. 760/- ఎమ్.ఒ. ద్వారా గాని, డి.డి. ద్వారా గాని పంపిన వారికి డబ్బు అందిన వెంటనే పంపబడును. డి.డి. లేదా ఎమ్.ఒ. కోసం - గొల్లపూడి రామకృష్ణ, విశాఖపట్నం (లేదా) చెన్నై అనే పేర పంపాలి.

పైన చెప్పిన 14 పుస్తకాలు ఒక మన్నికైన అట్టపెట్టెలో పేర్చి, రవాణాకు సిద్ధం చేసాము. దీనిని భద్రపరచుకోవడానికి గాని, బహుమతిగా (కానుకగా) మీ ఆప్తులకు ఇవ్వడానికి గాని, సంపాదించుకోవడం మంచిది.

**విశాఖపట్నం అడ్రసు :**
గొల్లపూడి రామకృష్ణ, ప్లాటు నెం. 202, డోరు నెం. 9-40-2, కళాభారతి ఎదురుగా, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం-530 003 (ఫోన్ : 0891-2553181)

**చెన్నై అడ్రసు :**
గొల్లపూడి రామకృష్ణ, 6, శారదాంబాళ్ వీధి, గోకులం కాలనీ, టి.నగర్, చెన్నై - 600 017. (ఫోన్ : 044-28267559, 28261215)



## సోనాలి పతిభక్తి

సోనాలి బింద్రేకి సెంటిమెంట్లతోపాటు పతిభక్తి కూడా ఎక్కువే. ఈమధ్య తన 30వ పెళ్ళి వార్షికోత్సవం సందర్భంగా జితేంద్ర పెద్ద పార్టీ ఇచ్చాడు. అదేరోజు నార్త్‌లో జరుపుకునే 'కర్వాచౌత్' పండుగ కూడా. ఆరోజు పగలంతా ఉపవాసముంటే, తన జీవిత భాగస్వామికి మంచి జరుగుతుందని నమ్మకం. దాంతో సోనాలి బింద్రే పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోకుండా ఉపవాసముండింది. రాత్రికి జితేంద్ర ఇచ్చిన పార్టీలో పాల్గొని మస్తుగా లాగించింది. ఉపవాసమున్నవారిలో అమితాబ్ కూడా వున్నారు.

అయ్యింది.

పడ్డవాడ్ని ప్రయత్నపూర్వకంగా లేచికూర్చుని చూద్దును గదా... అక్కడ రమణలేడు... క్రిందపడ్డ ముగ్గురు పోలీసులు అతికష్టం మీద లేస్తున్నారు. ''ముండాకొడుకుని దాటించేసారు...'' అంటూ కందగడ్డలాంటి మొహంతో ఒగుర్చుతూ వస్తున్నాడు నాలుగో పోలీసు. చెల్లా చెదురుగా పరుగులెత్తిన ప్యాసింజర్లు నెమ్మదినెమ్మదిగా భయంగా తమ తమ సామాన్లు ఏరుకుంటున్నారు. తమ మనుషుల కోసం గొంతెత్తి పిలుస్తున్నారు కంగారుగా.

''ఇదుగో వీడే- వీడింకా పారిపోలేదు. వీడే వాడ్ని తప్పించేసాడు. పట్టుకోండి లమ్డీ కొడుకుని'' అని అరిచాడు ఒక పోలీసు నన్ను చూపిస్తూ.

అంతే!

నలుగురు పోలీసులు నా మీద కలియబడి, బూటు కాళ్లతో తంతూ, తుపాకీ మడమలతో కుమ్ముతూ, కాలొకడూ చెయ్యొకడూ పట్టుకుని, నేల మీద ఈడ్చుతూ బయటకు లాక్కుపోసాగారు...

* * *

ఒళ్లంతా పచ్చి పుండులా వుంది.

బట్టలు మట్టి కొట్టుకుపోయి, చిరిగిపోయాయి.

చెయ్యి ఎత్తాలన్నా, కాలు చాచాలన్నా విపరీతమయిన బాధగా వుంది. నా గోడు పట్టించుకునే మనిషి లేడు.

ఒక్కటే ప్రశ్న- ''సూర్యంకీ నీకూ ఏమిటీ సంబంధం?''- అంతే!'' సూర్యంగా నాకు తెలియదు బాబోయ్. అతను రమణగా నా చిన్ననాటి మిత్రుడు. ఎంతో తెలివయిన వాడు. ఎస్సెస్సెల్సీ చదువుతున్న రోజుల్లోనే బిఎ వాళ్లకూ ట్యూషన్లు చెప్పేవాడు. ఆ చిన్న వయస్సులోనే మేధావుల సభల్లో అనర్గళంగా వుపన్యాసాలిచ్చి వాళ్లని ఆశ్చర్యపరిచేవాడు. అలాంటి వాడ్ని సంకెళ్లలో చూడడం బాధనిపించి నా ప్రయత్నం లేకుండానే పలకరించానంతే...'' అని ఎంత మొత్తుకుంటున్నా వినే నాథుడే లేడు.

నేనున్నది లాకప్ గది. గోల్ దగ్గర బంతి కోసం కుమ్ముకునే ఫుట్‌బాల్ ప్లేయర్లలా నలుగురు పోలీసులకు మరో యిద్దరు యిన్‌స్పెక్టర్లు తోడై నన్ను కుళ్ళబొడిచేసారు.

వాళ్లు చెబుతున్న పేరు 'సూర్యం'. అంటే మా రమణ తీవ్రవాదిగా మారాక ఆ పేరు పెట్టుకున్నాడన్నమాట. వీళ్ల ఆందోళన, కోపం, కసి చూస్తుంటే – రమణ తప్పించుకుపోవడం వీళ్ల పీకల మీదకు తెస్తుందన్న మాట. నక్సలైట్లలో ఎంతో ముఖ్యమయిన వాడ్ని నేను తప్పించానని వాళ్ల అభియోగం, కోపం. ఇప్పుడు నన్నేం చెయ్యబోతున్నారు వీళ్లు?! చంపేస్తారా?! అత్యంత ప్రమాదకరమైన నేరస్థుడిగా కేసు నమోదు చేయించి, జైలు గోడలమధ్య బంధిస్తారా?! నన్ను నమ్ముకున్న నా కుటుంబసభ్యులు... ఇన్నాళ్లుగా నేను సంపాదించుకున్న పేరు ప్రతిష్టలూ... నా ఉద్యోగం ... ఎలాంటి పరిస్థితి తెచ్చి పెట్టావురా భగవంతుడా...!

ప్రమోషన్ మీద బ్యాంకు మేనేజరుగా ఆర్డర్లు తీసుకోవడానికి కరీంనగర్ వచ్చాను హైద్రాబాద్

నుంచి. జోనల్ ఆఫీసు నుంచి 'పోస్టింగ్' ఆర్డర్లు తీసుకుని, బస్టాండ్‌కి వచ్చాను. నేనెక్కవలసిన బస్‌వచ్చేసివుంటే... నేనసలు రమణని చూడకుండా వుండివుంటే... చూసినా గుర్తుపట్టకుండా వుండి వుంటే... గుర్తుపట్టినా పోలీసుల మధ్య సంకెళ్లలో వున్న స్నేహితుడ్ని పలకరించకుండా వుండి వుంటే... నో!... పలకరించకుండా వుండలేను. చిన్ననాటి మిత్రుడే యిప్పటికీ కళ్లముందు మెదలుతున్నాడు. లెక్కల్లో నేను వీక్ అయితే సులభమైన సూత్రాలు చెప్పి లెక్కలు నాకు ప్రియమైన సబ్జెక్టుని చేసింది వాడు కదూ? మా అమ్మకు జ్వరంగా వుండి, నేను స్కూల్‌డే నాటకంలో వెయ్యలేనంటే- మాయింటి దగ్గర మా అమ్మకు తోడుగా నాకంటే ఎక్కువగా కాచుకుని వుండి, నాచేత నాటకంలో వేషం వేయించి, నాకు బెస్ట్ యాక్టర్ బహుమతి రావడానికి కారణమయ్యింది వాడు కదూ? అటువంటి మంచి మిత్రుడ్ని గుర్తుపట్టనట్లు నటించడం నాకు సాధ్యమా?!

''ఎస్పీ సాబస్తాంద్రు...'' అని చిన్నగా కేక పెట్టారెవరో.

పోలీస్ స్టేషన్‌లో వున్న వాళ్లంతా ఎవరి స్థానాల్లో వాళ్లు సర్దుకుంటూన్న సవ్వడి. గాలిని కోస్తూ సెల్యూట్‌లు, బూట్ల చప్పుళ్లు...

రెండు నిమిషాలయ్యింది.

బయట మాటలు స్పష్టంగా వినిపించడం లేదు.

నాలో భయం ఎక్కువ అవుతోంది...

నా జీవితం అంతం అయిపోతోందన్న భయం...

ఇద్దరు పోలీసులు లోపలకొచ్చారు.

''లేచే'' అంటూ కసుర్తూ, నా చంకల్లో చేతులేసి, నిటారుగా నిలబెట్టి, బలవంతంగా బయటకు నడిపించారు. డి ఎస్పీ అటు తిరిగి, లోవాయిస్‌లో ఫోనులో ఎవరితోనో మాట్లాడుతున్నాడు. ఇన్‌స్పెక్టర్లు, పోలీసులు, భయం భయంగా నిలబడి వున్నారు.

నన్ను డిఎస్పీకి దగ్గరగా నేలమీద కూలేసారు.

''మోగాళ్ల మీద గూసో'' అని గద్దించాడొక పోలీసు.

పచ్చిపుండయిన మోకాళ్ల మీద కూర్చునేసరికి నరకం కనిపించింది. ''అమ్మా'' అన్నా.

'నోర్మూసుకో' అన్నట్లుగా వురిమిచూసాడు ఇన్‌స్పెక్టరు. పంటిబిగువున బాధని ఆపుకున్నాను తలవంచుకుని.

''తలెత్తి గూసోబే'' అని రహస్యంగా కసిరాడు ఓ పోలీసు.

తల ఎత్తాను. ఫోను పెట్టేస్తూ, ఎర్రబడ్డ మొహంతో నా వైపు తిరిగాడు డియస్పీ... టోపీ తీసి బల్లమీద పెడ్తూ- నా కళ్లల్లోకి....

ఇద్దరి కళ్లూ ఒక్కసారే కలుసుకున్నాయి- అంతే!....

అలాగే నిలిచిపోయాయి... ఒక నిముషం పాటు...!

''చ... క్ర... వ.... ర్తీ...'' ధ్వని రహితంగా కదిలాయి నా పెదవులు.

మరో నిముషం అలాగే నా కళ్లల్లోకి చూసి, ''అతన్ని లేపి, కుర్చీమీద కూర్చోపెట్టండి'' అని ఆర్డరు వేసాడు డియస్పీ- తేరుకుంటూ.

ఇద్దరు పోలీసులు నన్నులేపి, కుర్చీలో కూలేసారు. మళ్లీ ''అమ్మా'' అన్నాను. ''నెమ్మదిరా'' అని తమని కసిరిన డియస్పీవైపు చటుక్కున ఆశ్చర్యంగా, అయోమయంగా చూసిన పోలీసులు సర్దుకుని ''యస్సర్'' అన్నారు.

''మీరంతా బయటకు పొండి'' అన్నాడు డియస్పి.

''యస్సర్'' అంటూ అంతా బయటకు వెళ్లిపోయారు.

''తలుపు వేసెయ్యండిరా'' అన్నాడు.

తక్షణం తలుపులు మూసుకున్నాయి.

చక్రవర్తివైపే చూస్తున్నాను. చిన్ననాటి నా ప్రాణమిత్రుల్లో ఒకరు నక్సలైట్!! ఒకరు డియస్పి...!!?

చక్రవర్తి కుర్చీ నా దగ్గరగా లాక్కుని, నా కళ్లల్లోకి ఆశ్చర్యంగా చూస్తూ, ''బాలూ... నువ్వెందుకు ఈ గొడవల్లో తలదూర్చావురా?!'' అన్నాడు. ఆత్మీయంగానూ, బాధగానూ. వాడి చేతుల్లో ముఖం దాచుకుని, ఒక్కసారి బావురు మన్నాను. ఓదార్చుతూ, నిమిరాడు. రెండు నిమిషాలకు క్రమేపీ తేరుకుని, తలెత్తాను.

''నువ్వెంత డేంజరస్ పని చేశావో తెలుసా నీకు? రమణ యిప్పుడు మన చిన్ననాటి స్నేహితుడు రమణ కాదురా - వాడిప్పుడొక హార్డ్ కోర్ నక్సలైట్. వాడి తల మీద లక్ష రూపాయల రివార్డుంది. అతికష్టం మీద వాడ్ని పట్టుకున్నాం. ఈ విషయం వినగానే ఐజిగారు నన్ను స్పెషల్‌గా కంగ్రాట్యులేట్ చేసి, ప్రమోషన్‌కి కన్సిడర్ చేస్తా మని చెప్పారు. ఇప్పుడు నువ్వు చేసిన పిచ్చిపనితో నా ప్రమోషన్నా పోగొట్టావు- నీ ప్రాణం మీదకే తెచ్చుకున్నావు. అసలు ముగ్గురం తలో దారీ వెళ్లిపోయి చాలా ఏళ్లు అయ్యిందిగా. మళ్లీ యిప్పుడు యిన్నాళ్లకి వాడికోసం ఎందుకింత త్యాగం చేసావు?'' అన్నాడు చక్రవర్తి.

నేను జరిగినదంతా వివరంగా చెప్పాను.

ఆశ్చర్యపోయాడు చక్రవర్తి. పోలీసుల చేతుల్లో నేను పడ్డ బాధలకి నొచ్చుకున్నాడు. ''ఇంకా నయం- బస్టాండులోనే కాల్చి చంపేశారు కాదు నిన్ను'' అన్నాడు.


ఒక్కసారిగా వెన్నెముకలో ఒణుకుపుట్టింది.

''చక్రవర్తీ- అయితే యింక నా బ్రతుకు కటకటాల వెనక ఆజన్మాంతం గడవడమో, లేక అర్ధంతరంగా అంతరించి పోవడమోనేనా?'' అన్నాను పూడుకుపోతూన్న గొంతుతో.

చటుక్కున నా భుజం మీద చెయ్యివేసి, ఓదార్చుతూ తట్టి, సాలోచనగా పచార్లు ప్రారంభించాడు చక్రవర్తి. రెండు నిమిషాలు గడిచాక, ఒక డెసిషన్‌కి వచ్చిన వాడిలా, ''నువ్వు రమణని గాని, నన్ను గాని అసలు చూడలేదు! అసలు మేమిద్దరం ఎవరిమో నీకు తెలియదు- అంతే! ఓకే?'' అన్నాడు.

తెల్లబోయి చూస్తూ ''అర్థం కాలేదురా'' అన్నా.

బాగా దగ్గరకొచ్చి, నుదిటి మీద చెమటిని తుడుస్తూ, ''మైడియర్ బాలూ! నువ్వు



అమాయకుడివి. నీ జీవితం నాశనం కాకూడదు. ఇక నేను నా జీవితాన్ని నాకు నచ్చిన రీతిలోను. రమణ వాడి జీవితాన్ని వాడికి నచ్చిన రీతిలోనూ గడుపుకుంటున్నాం. ఉద్యోగరీత్యా నేను, సిద్ధాంత రీత్యా వాడూ అటో ఇటో తేల్చుకోవలసిన వాళ్లం. మరో దారి లేదు. ఇంక ఈ విషయాన్ని గురించి గాని, మా ఇద్దరి గురించి గాని జన్మలో ఆలోచించకు. గుడ్‌బై మై ఫ్రెండ్...''

అంటూ చరచరా వెళ్లి, ఇన్‌స్పెక్టర్స్‌కు ఏదో ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి, జీపులో వెళ్లిపోయాడు చక్రవర్తి.

బిలబిలమంటూ లోపలకొచ్చారు ఇన్‌స్పెక్టర్లు, పోలీసులు.

''వెరీసారీ సర్'' అంటూ నాకు సపర్యలు ప్రారంభించారు.

చిరిగిపోయిన బట్టలు తీసి, నా ఒళ్లంతా శుభ్రమైన తెల్లని టర్కీ టవల్‌తో తుడిచారు. నాకు దగ్గరగా ఫ్యానుపెట్టారు.

మరో పదినిముషాలకు డాక్టరొచ్చాడు. దెబ్బలని పరీక్షించి ఒంటినెప్పులు తగ్గడానికి పెయిన్‌కిల్లర్ ఇంజక్షన్ ఇచ్చారు. రెండు టాబ్లెట్లిచ్చి మింగమన్నాడు.

క్యారేజీలో భోజనం వచ్చింది- తిన్నాను.

శుభ్రమైన ఓ జత బట్టలొచ్చాయి- వేసుకున్నాను.

''మేం మిమ్మల్ని మా జీప్‌లో డ్రాప్ చేస్తే జనానికి అనుమానమొస్తుంది సార్. గప్‌చుప్‌గా బయటకు వెళ్లిపోయి, బయట ఆటోవుంది. దాన్లో బస్టాండుకి వెళ్లిపోండి సార్. అక్కడ మీ సూట్‌కేసు సేఫ్‌గానే వుంది. పచ్చచొక్కా వేసుకున్న మా పోలీసు మఫ్టీలో దానికి కాపలా వున్నాడు. మిమ్మల్ని చూడగానే గప్‌చిప్‌గా వెళ్లిపోతాడు. మీ దారిన మీరు మీక్కావలసిన వూరెళ్లిపోండి. ఇవి ఎస్పీగారి ఆర్డర్స్ సార్ మాకు'' అన్నాడు ఓ సబ్ ఇన్‌స్పెక్టరు అతి వినయంగా ఒంగి.

పగిచర్యల కారణంగానూ, భోజనం కారణంగానూ, మందుల కారణంగానూ కొంత శక్తి రావడంతో నెమ్మదిగా లేచి బయట వేచివున్న ఆటోవైపు నడిచాను...

.........

ఎస్సయి చెప్పినట్లుగానే మఫ్టీ పోలీసు నా సూట్‌కేసు వైపు కళ్లతో సంజ్ఞచేసి, 'వస్తా సార్' అన్నట్లుగా చూపుల్లోనే వినయం కురిపించి, వెళ్లిపోయాడు- బస్‌స్టేషన్‌లో.

సూట్‌కేస్‌ని దగ్గరకు జరుపుకుంటూ, బల్లమీద కూర్చున్నాను.

చుట్టూ అంతా క్రొత్త ప్యాసింజర్లు కావడంతో ఎవరూ నావైపు ప్రత్యేకంగా చూడడం లేదు. ఏమీ కానట్లు, ఎవరిగొడవలో వాళ్లున్నారు. మళ్లీ వాన మొదలయ్యింది.



ఒక రాజకీయ నాయకుడు ఖర్మకాలి ఒక ఆటవిక తెగకి చిక్కాడు

నీకేం కావాలో కోరుకో వంద బెత్తం దెబ్బలా? హగ్గభగ్గనా? అని నాయకుడు అడిగాడు.

హగ్గభగ్గా అంటే అర్థంకాక దాన్ని కోరుకున్నాడు.

వంద దెబ్బల్ని కొరడాతో కొట్టారు తెగవాళ్ళు.

తెలియని మాటల జోలికి వెళితే అసెంబ్లీలో అయితే ప్రమాదం లేదుగాని బయట ప్రమాదమే అనుకున్నాడు లేచిన తాటల్ని చూసుకుంటూ రాజకీయవాది.

''పల్లీ పల్లీ- పల్లీ కావాల్నాసార్''

''వద్దు'' ఖచ్చితంగా చెప్పాను.

''పల్లీసార్- పల్లీ'' రెట్టించాడు.

''అబ్బ వద్దయ్యా మొగడా'' విసుక్కున్నాను.

''పల్లీసార్- పల్లీ'' గొంతుమారింది.

''వద్దంటూంటే..'' కోపంగా వాడివైపు చూసాను.

''పల్లీసార్- పల్లీ'' కళ్లు టపటపలాడించాడు.

నిశ్చేష్టుడనైపోయాను! - రమణ!! చేతులకు సంకెళ్లులేవు- ఒంటిమీద బట్టలు యిందాకటివి కావు- తలమీద వెంట్రుకలు లేవు- తలగెడ్డం నున్నగా గీసుకుని, వేరుసెనగ బుట్టతో, నిక్కరు, బనీనుతో...

బాగా దగ్గరగా మోకాళ్లమీద కూర్చున్నాడు రమణ-

''మొహంలో ఏ ఫీలింగ్సూ చూపించకు బాలూ- రియల్లీ అయాం వెరీసారీ- నా కారణంగా నువ్వు చాలా యిబ్బందికి గురయ్యావు. మావాళ్లు నిన్ను ఫాలో అవుతూ, నాకు సమాచారం అందిస్తున్నారు. చక్రవర్తి నీ జీవితం నాశనం కానివ్వడన్న నమ్మకం నాకుంది. మళ్లీ నువ్వు బస్టాండుకి చేరావని తెలుసుకుని సారీ చెప్పడానికే యిలా వచ్చాను. చక్రవర్తి గురించి గాని, నా గురించి గాని యిక జన్మలో ఆలోచించకు. ఇక మా జీవితాలు అటో... ఇటో... అంతే! విష్ యు గుడ్ లక్... ఇంద పల్లీలు తీసుకుని డబ్బు లివ్వు...''- ఈ మాటలన్నీ పల్లీలను కొలుస్తూ, పొట్లాం కడుతూ, పెదవులు ఎక్కువగా కదల్చకుండా, మొహంలో ఎటువంటి భావాలు చూపించకుండా చెబుతున్న రమణ ముఖంలోకి కళ్లప్ప గించి చూస్తూ, జేబులోంచి డబ్బులు తీయబోతున్నాను... ఇంతలో...

బస్సులు ఆగే 'బే'లోకి సర్రున దూసుకొచ్చింది పోలీస్ జీపు... దాని వెనగ్గా వ్యాను... జీపులోంచి ముందు చక్రవర్తి, వెనగ్గా పోలీసులు దూకారు... వాళ్ల చేతుల్లో రివాల్వర్లు... తుపాకులు....

కంగారుగా చూసాను వాళ్లవైపు...

ఎప్పుడు తిరిగాడో తెలియదు... చువ్వలా లేచి నిలబడ్డాడు రమణ- చేతిలోని పల్లీల బుట్టతో సహా చక్రవర్తికి ఎదురు పరుగెత్తాడు... అమాంతం ఎగిరి, చక్రవర్తి మీద పడ్డాడు... చక్రవర్తి చేతిలోని రివాల్వరూ, రమణ చేతిలోని బుట్టలోని బాంబులూ ఒక్కసారే పేలాయి.

పెద్దగా ధ్వని... దట్టంగా పొగ... అరుపులూ... ఏడుపులూ.... హాహా కారాలూ... అందరూ అటూ యిటూ పరుగులూ...

చేష్టలుడిగి నిలబడిపోయింది నేనొక్కడ్నే...

పొగపలచబడ్డాక క్రిందపడి గిలగిలా కొట్టుకుంటూన్న వాళ్లవైపు పరుగెత్తాను.

అలా గిలగిలా కొట్టుకుంటూన్న వాళ్లల్లో మామూలు ప్యాసింజర్లు వున్నారు... పోలీసులువున్నారు... వాళ్ల మధ్యలో... చక్రవర్తీ, రమణ... నుజ్జు నుజ్జు అయిపోయిన శరీరాలతో...

వాళ్లను చూస్తూంటే గుండెలు జారిపోతున్నట్లుగా వుంది...

వాళ్లిద్దర్నీ కౌగిలించుకుని ఏడవాలనుంది...

మోకాళ్ల మీద కూర్చుని వాళ్ల ముఖాలవైపు ఒంగాను.

వాళ్ల చూపులు నావైపే వున్నాయి... ఆ చూపుల్లో 'గుడ్ బై ఫ్రెండ్... మా జీవితాలు... అటో.... ఇటో.... అంతే!' అన్న ఏకభావన! మరుక్షణం ఆ చూపులు బిగుసుకున్నాయి.

చిన్నపిల్లాడిలా బావురుమంటూ, యిద్దరు స్నేహితుల ముఖాల మీద చేతులుంచి, కనురెప్పల్ని దించాను ''గుడ్ బై ఫ్రెండ్స్'' అంటూ.

★